క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో చేరిక



కేటీఆర్ సమక్షంలో
బీఆర్ఎస్‌లో చేరిన లక్ష్మీనివాస్

తలకొండపల్లి: టీఎస్ఎస్ఓ (తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ శనివారం రాత్రి మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు మంత్రి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతించారు. మండల పరిధిలోని లింగరావుపల్లికి చెందిన లక్ష్మీనివాస్ టీఎస్ఎస్ఓ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. కోటి వన మహోత్సవ్ పేరిట మొక్కలు నాటి ప్రకృతి పర్యావరణానికి తోడ్పడ్డారు. అనేక విద్యారంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం, వారి సమస్యలన్నీ పరిష్కరించేలా చేయడానికే బీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి
జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని న్యామతాపూర్‌లో గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం బూత్ కమిటీని ఎన్నుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులకు నియామకపత్రం అందజేశారు. రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ గోపాల్, నాయకులు ఉన్నారు.

తులేకలాన్‌లో ఇంటింటి ప్రచారం..

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మండలంలోని తులేకలాన్‌లో బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోమారు గెలిపించుకుందామని కోరారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, సర్పంచ్ యాదగిరి, మాజీ సర్పంచ్ బీరప్ప, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కృష్ణకు ఘన సన్మానం



కృష్ణను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డిగ్రీ కృష్ణను ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. డిగ్రీ కృష్ణ ఇటీవల ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి నియామకపత్రాన్ని కృష్ణకు అందజేశారు. ఆదివారం మండల పరిధిలోని రామాకృష్ణాపురంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణను సన్మానించారు. సీనియర్ నాయకుడు రామకృష్ణ, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దశరథం, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, సోషల్ మీడియా అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అజీం, ఎస్సీసెల్ మండల చైర్మన్ చెన్నకేశవులు, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు రమేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆమనగల్లు: యాగం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



కడ్తాల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఇబ్రహీంపట్నం: దుర్గామాత

ఘనంగా శరన్నవరాత్రి

శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం దుర్గాదేవి వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఆలయ ఆవరణల్లో మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలకు నాయకులు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి, నెట్‌వర్క్



యాచారం: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కడ్తాల్: బతుకమ్మతో యువతి



ఇబ్రహీంపట్నం: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఆమనగల్లు: బతుకమ్మలతో మహిళలు



కడ్తాల్: హోమం నిర్వహిస్తున్న భక్తులు



తలకొండపల్లి: చుక్కాపూర్‌లో బతుకమ్మ సంబురాలు



ఇబ్రహీంపట్నం రూరల్: కొంగరకలాన్‌లో ఆర్ఎస్ఎస్ ర్యాలీ



ఆమనగల్లు: బతుకమ్మల నిమజ్జనం

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం
ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



క్రీడాకారులకు టీషర్టులు
అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: క్రీడలు యువకుల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎల్మినేడులో వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమారుడు మంచిరెడ్డి విక్రమ్‌రెడ్డి స్మారకార్థం ఎల్మినేడు ప్రీమియర్ లీగ్‌ను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మంచిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం విక్రమ్‌రెడ్డి పేరుమీద ఇలాంటి ఆటలు నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. ఎంపీపీ కృపేశ్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి వెంకటప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ అశోకవర్దన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నర్సింహ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న ఫొటోగ్రాఫర్లు

తలకొండపల్లి: మండల కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్.. ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో పక్షవాతానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఫొటోగ్రాఫర్ల జిల్లా సంక్షేమ సంఘం సభ్యులు.. ఆదివారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.10 వేలు, స్థానిక మండల కార్యవర్గం రూ.10 వేలు.. మొత్తం కలిపి రూ.20వేలు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శివలింగంగౌడ్, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో దావత్‌ల దసరా

- పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు
- ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్
- అయోమయంలో కాంగ్రెస్ శ్రేణులు
- దయానంద్ అందరినీ కలుపుకుపోయేనా..!

యాచారం: గ్రామాల్లో దసరా పండుగ రాజకీయ నాయకులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఓట్లు చీలిపోతాయేమో అనే భయం నేతలను వెంటాడుతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అతి ముఖ్యమైన పండుగ దసరా. ప్రతి ఏటా దసరా పండుగను నిరుపేదలు కూడా అప్పో, సప్పో చేసి ఘనంగా జరుపుకుంటారు. ఏ ఇంటిలో చూసిన దసరా పండుగకు తక్కువలా.. తక్కువ రూ. 20 వేల నుంచి రూ. 50 వేలకు పైగానే ఖర్చు చేస్తారు. అలాంటి పండుగ ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల సమయంలో వచ్చిందంటే పోటీచేసే అభ్యర్థుల దూలతీరినట్లే అవుతుంది. ఉద్యోగ, వ్యాపార, బతుకుదెరువు నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లిన వారు దసరా పండుగకు స్వగ్రామాలకు తరలివస్తారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ఈ దసరా పండుగ ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల పండుగగా మారింది. దసరా పండుగ ఖర్చు మొత్తం పోటీ చేసే అభ్యర్థుల నుంచి లాగేలా యువత చూస్తున్నారు. దసరా ఖర్చు నిమిత్తం... అన్నా అవతలి పార్టీకి చెందిన యువత 10 మంది మనవైపు వస్తామని అంటున్నారు..వారికి కావాల్సిందల్లా దావతే అన్నా అంటూ డబ్బులు గుంజుతున్నారు. ఇలాంటి దసరా దావత్‌లు నియోజకవర్గంలోని యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లో జోరుగా జరుగుతున్నాయి. గ్రామాల్లో దసరా దావత్‌లు నిత్యం రూ.లక్షల ఖర్చుతో జరుగుతున్నాయి. దసరా దావత్‌లతో గ్రామాల్లో బెల్టు దుకాణాల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతున్నాయి.

జోరుమీదున్న కారు..

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పార్టీ ముఖ్యులతో సమావేశాలు, ధూంధాం కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికంటే ముందంజలో ఉన్నారు. గ్రామాల్లో తటస్థ నేతలు, విశ్రాంత ఉద్యోగులు, కులాల వారీగా పెద్దలను కలుస్తూ ఓటువేయాలని అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికే ఆయన కొడుకు పాదయాత్రతోనియోజకవర్గాన్ని చుట్టేశారు.

అయోమయంలో కాంగ్రెస్ శ్రేణులు..

ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసే అభ్యర్థి పేరు ఖారారు కాకపోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఈ దఫా క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి మంచి అనుకూల వాతావరణం కనిపిస్తోంది. పోటీచేసే అభ్యర్థి ఖారారైతే చాలు గెలుపే లక్ష్యంగా కృషి చేసే విధంగా ఆ పార్టీ క్యాడర్ సన్నద్ధమైంది. అయితే అభ్యర్థి ప్రకటన ఆలస్యంతో ఆ పార్టీ శ్రేణులు దసరా దావత్‌లకు లొంగిపోయే పరిస్థితి నెలకొంది. ఓ మారు కాంగ్రెస్ పార్టీ టికెట్ మల్‌రెడ్డి రంగారెడ్డికి, మరో మారు దండెం రాంరెడ్డి, మర్రి నిరంజన్‌రెడ్డికి అంటూ ప్రచారం అవుతుండటంతో ఆ పార్టీ శ్రేణులు ఎటువైపు వెళ్లాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు.

దయానంద్‌గౌడ్ పేరు ప్రకటనతో...

బీజేపీ అభ్యర్థిగా నోముల దయానంద్‌గౌడ్ పేరును ఆదివారం పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. నోముల దయానంద్‌గౌడ్ పేరు ప్రకటనతో కొంతమంది ఆ పార్టీ శ్రేణులే పెదవి విరుస్తున్నారు. నోముల దయానంద్‌గౌడ్ అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మినహా యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల్లో పెద్దగా పరిచయం లేని వ్యక్తి. కొన్నిరోజుల కింద బీజేపీ అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్ పేరు ప్రచారంలో ఉంది. ఆయన మాజీ ఎంపీ కావడంతో.. బీఆర్ఎస్‌లోని కొందరి నేతలతో మంచి పరిచయాలు ఉండడంతో గెలుపు, ఓటములను శాసించే స్థాయికి వెళ్లవచ్చనే భరోసా ఆ పార్టీ శ్రేణుల్లో ఉండింది. మొత్తానికి గ్రామాల్లో దసరా నేపథ్యంలో దావత్‌లు జోరుగా జరుగుతున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు. దావత్‌లు ఇచ్చి మచ్చిక చేసుకునే పనుల్లో పడ్డారు. ఇంత చేసినా చివరికి ఎన్నికలు సమీపించనప్పుడు పెద్ద మొత్తంలో ఎవరు ముట్టజెబుతారో వారివైపు ఓటర్లు మొగ్గు చూపక మానరు అనే సందేహం కూడా అభ్యర్థుల మదిలో ఉంది.

నేడు విజయదశమి

ఇబ్రహీంపట్నం: తెలంగాణ ప్రజలకు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటి విజయదశమి. ఈ పండుగను ఇబ్రహీంపట్నంలో సోమవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరూ ఈ పర్వదినాన నూతన వస్త్రాలు ధరించి, జమ్మి వృక్షానికి పూజలు చేసి అమ్మవారిని దర్శించుకుంటారు.పట్నంలోని శ్రీ ఈశ్వరాంజనేయ ఆలయంలోని రాజరాజేశ్వరీమాత ఆదివారం లలితాత్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

- కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి



ఆమనగల్లు: కసిరెడ్డి సమక్షంలో
కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

ఆమనగల్లు: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఆమనగల్లు మండలం రాంనుంతలలోని డీఎంకె ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో నుచ్చుగుట్టతండాకు చెందిన నాయకులు.. కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేస్తామని చెప్పారు. ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్, ఆమనగల్లు, కడ్తాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు జగన్, బిచ్చానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు నరేందర్, రమేష్, శ్రీనివాస్, సంతోష్, నెహ్రూ, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి..

తలకొండపల్లి: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీకసిరెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి తదితరులు హాజరై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పడకల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్సీ మాట్లాడారు. పేపర్ లీక్‌లు, కోర్టు తీర్పులతో ప్రభుత్వం పరీక్షలను రద్దు చేసి వాయిదా వేయడంతో నిరుద్యోగ యువతకు తీరని నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామన్నారు. అనంతరం శతాబ్ది టౌన్‌షిప్ ప్రొప్రైటర్ శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్సీ కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హన్మానాయక్, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, బాలురెడ్డి, ఎలమందారెడ్డి, భాస్కర్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, రమాదేవి, జగ్గారెడ్డి, సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దశరథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు అంజయ్యగుప్తా, రవీందర్‌యాదవ్, ఎంపీటీసీలు రమేష్, రఘునాయక్, రవీందర్‌యాదవ్, సోషల్ మీడియా అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి అజీం, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవిరఘురాం, మండల ఎస్సీసెల్ చైర్మన్ చెన్నకేశవులు, సర్పంచ్‌లు వెంకట్రాంరెడ్డి, శ్రీశైలం, రేణురెడ్డి, కృష్ణ, డేవిడ్, యాదయ్యగౌడ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ప్రచారం

కడ్తాల్: అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని కర్కల్‌పహాడ్‌లో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి మణికంఠరెడ్డి, కృష్ణయ్య, సైకిలాబ్, అశోక్, సత్యం, వీరయ్య, పాండు, భూషణ్, పురుషోత్తం, శ్రీను, దర్శన్, ప్రవీణ్, క్రాంతి, నవీన్, జశ్వంత్, శివ, విజయ్, చరణ్, దినేశ్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో బీజేపీదే విజయం

- మాజీ జెడ్పీటీసీ హరిప్రసాద్



బీజేపీ కార్యాలయ ప్రారంభోత్సవంలో నాయకులు

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఆచారి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ కండె హరిప్రసాద్ కోరారు. ఆమనగల్లు మండలం పోలెపల్లిలో బీజేపీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతి పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. మరోమారు మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌కు బీజేపీనే ప్రత్యామ్నాయం అన్నారు. కల్వకుర్తిలో బీజేపీ అభ్యర్థి ఆచారి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఒగ్గు ప్రభాకర్, నాయకులు నర్సింహ, లక్ష్మణ్‌రావ్, భగవాన్‌రెడ్డి, వెంకటేశ్, శంకరయ్య, సత్యనారాయణ, రవి, శ్రీశైలం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామికి పూజలు

కడ్తాల్: మండల కేంద్రంలోని కాటమయ్య ఆలయంలో కొలువైయున్న కంఠమహేశ్వర స్వామికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించారు. పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఘనంగ ఆపూజలు చేస్తారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, నాయకులు యాదయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌గౌడ్, కేశవులుగౌడ్, శ్రీరాములుగౌడ్, జంగయ్యగౌడ్, శంకరయ్య, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.